# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 01, 2023

JAGTIAL

పేజీలు : 12
PAGES


## తిన్న రేవును మరువద్దు

- పనిచేసే ప్రభుత్వాన్నే దీవించాలి
- కాంగ్రెస్‌తో రాష్ట్రానికి ప్రమాదం
- ఆ పార్టీ చెప్పేవన్నీ మాయమాటలే
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- నేరెళ్ల, అక్కాయిపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర

..12లో

ధర్మపురి: అక్కాయిపల్లిలో మాట్లాడుతున్న ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్, పక్కన ఎమ్మెల్సీ ఎల్ రమణ





ధరూర్‌లోని తమ ఇంటి ముందు మూగల వెంకటస్వామి, ప్రమీల దంపతులు




## స్వరాష్ట్రంలో

# కొలువుల వెలుగులు

### రాష్ట్రం రాబట్టె మా కల నెరవేరింది

మాది జగిత్యాల అర్బన్ మండలం ధరూర్. నేను స్వర్ణకార వృత్తి పని చేస్త. నా భార్య ఇంటి పని చేస్తది. మాకు ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ. ఉన్న దాంట్లో కూతురికి పెండ్లి చేసినం. పెద్ద కొడుకు మూగల హరీశ్ మెడికల్‌షాప్‌లో పని చేస్తండు. చిన్న కొడుకు నరేశ్ చిన్నప్పటి నుంచి చదువులో ముందంజలో ఉండెటోడు. బీటెక్ చేసిండు. తెలంగాణ గవర్నమెంట్ అచ్చిన తర్వాత నేను జాబ్ కొడ్తనే అనెటోడు. అన్నట్టే రాష్ట్రం అచ్చింది. జాబ్‌లు పడ్డయి. నా కొడుకు పోలీస్ కొలువు కోసం కష్టపడ్డడు. 2016ల కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసిండు. కానీ, అప్పుడు రాలె. మళ్ల 2020ల ప్రిపేరైండు. అనుకున్నట్టే పోలీస్ కొలువు సాధించిండు. మా కాందాన్ల ప్రభుత్వ ఉద్యోగం చేసేటోళ్లే ఎవరు లేరు. నా చిన్న కొడుకు నరేశ్‌తో ఆ బాధ తీరింది. తెలంగాణ రాబట్టే నా కొడుక్కి కొలువు అచ్చింది. మా కల నెరవేరింది. ఇప్పుడు ఎక్కడికెళ్లినా నాకు గర్వంగా ఉన్నది. మా కొడుకు లెక్కనే ఎంతో మంది పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు గవర్నమెంట్ నౌకర్లు కొట్టిన్రు.

**- మూగల వెంకటస్వామి, ప్రమీల దంపతులు (జగిత్యాల)**



### రాష్ట్ర సర్కారు సహకారం.. యువత కల సాకారం

అవి రెక్కాడితేగానీ డొక్కాడని బతుకులు. నిరుపేద కుటుంబాలు. 'తమ జీవితాలు ఇంతే.. పిల్లల భవిష్యత్ అయినా బాగుండాలి' అని కష్టపడి చదివించినా భవిష్యత్‌కు భరోసా లేని గడ్డు పరిస్థితులు. ప్రభుత్వాలు ఎన్నిమారుతున్నా ఏండ్లతరబడి ఉద్యోగాల భర్తీ లేక ఆగమైపోయిన కుటుంబాల కొలువుల కల స్వరాష్ట్రంలో నెరవేరింది. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా బీఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చీ రాగానే జంబో నోటిఫికేషన్లు వేస్తూ ఉద్యోగాలు కట్టబెట్టింది. గ్రూప్స్, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయశాఖ, పంచాయతీ శాఖ, ఇలా ప్రతి శాఖలో దశాబ్దాలుగా భర్తీకి నోచుకొని వేలాది పోస్టుల్లో నియామకాలు చేపట్టగా, యువత కల నెరవేరింది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా దొరికింది. పైరవీలు, అవినీతికి తావులేకుండా కేసీఆర్ సర్కారు కృషితోనే తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయని, తమ దశ తిరిగిందని తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

**- జగిత్యాల, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)**

- తెలంగాణ ఏర్పాటు తర్వాత పారదర్శకంగా ఉద్యోగ నియామక ప్రక్రియ
- ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి మరీ ప్రోత్సాహం
- దశాబ్దాల తర్వాత భర్తీకి నోచుకున్న ఖాళీలు
- ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి జాబ్స్
- పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉద్యోగాలు
- కుటుంబాల్లో హర్షాతిరేకాలు
- సీఎం కేసీఆర్ కృషితోనే తమ పిల్లల కల నెరవేరిందంటున్న తల్లిదండ్రులు

..6లో

## ఆరు గ్యారెంటీలన్నీ ఉత్తవే



జగిత్యాలరూరల్: చల్‌గల్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం
- కర్ణాటకలో ప్రజలను నిండా ముంచింది
- ఐదు గంటల కరెంటిచ్చే ఆ పార్టీ కావాలా.. 24 గంటల నిరంతర విద్యుత్ ఇచ్చే బీఆర్‌ఎస్సా..
- ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- సీఎం కేసీఆర్ రాష్ట్రానికి ఒక ధీమా
- జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

.. 12లో

## ప్రచార బాటలో వైద్య సేవ



మెట్‌పల్లి: మహిళ ఆరోగ్యానికి సంబంధించి కేస్‌షీట్‌ను పరిశీలిస్తున్న కోరుట్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేకత
- ఊరూరా విస్తృత పర్యటనలు
- ప్రజల బాగోగులు తెలుసుకుంటూ ముందుకు
- అనారోగ్య బాధితులకు వైద్య సాయం
- తాజాగా మెట్‌పల్లిలోని పార్టీ ఆఫీసులోనూ పలువురికి సేవలు

.. 12లో



మేడిపల్లి: మాట్లాడుతున్న వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, పక్కన దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి

.. 12లో

## రైతుబంధు ఇచ్చే బీఆర్‌ఎస్సా

## రాబందు కాంగ్రెస్సా

- ఎవరు కావాలో మీరే ఆలోచించుకోండి
- ఆ పార్టీ వస్తే రాష్ట్రం మళ్లీ అంధకారమే
- వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు